సాక్షి విజయనగరం

సోమవారం । 6 । మే । 2024



గెలుపు పార్టీలో చేరికల జోరు

వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం కావడంతో చేరికలు జోరందుకున్నాయి. - 8లో



మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే.. - 8లో

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మంత్రి బొత్స అన్నారు.



పేదల వైద్యానికి.. ప్రభుత్వం భరోసా.. - 8లో

జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యమిస్తోంది.

న్యూస్‌రీల్

ప్రశాంతంగా ముగిసిన నీట్



విజయనగరం అర్బన్: మెడికల్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన నేషనల్ ఎంట్రెన్స్ అండ్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నీట్) జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 571 పట్టణాల్లోనూ, 14 బోర్డు సిటీలలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నీట్‌ను నిర్వహించింది. జిల్లా కేంద్రంలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో 1,727 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 40 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో బాలికలు 1,282 మంది, బాలురు 405 మంది ఉన్నట్టు పరీక్షల నిర్వహణ జిల్లా కో–ఆర్డినేటర్ రవి కె.మండా తెలిపారు.

బాలేరు రోడ్డుకు ఏనుగుల గుంపు



బాలేరు వద్ద ఏబీ రోడ్డు సమీపంలోని పంట పొలాల్లో ఏనుగుల గుంపు

భామిని: ఆహారం కొరతతో ఏనుగుల గుంపు పట్టపగలు ఆరు బయటకు వచ్చి ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ క్రమంలో ఆదివారం భామిని మండలంలోని బాలేరు వద్ద ఏబీ రోడ్డు సమీపంలోకి నాలుగు ఏనుగుల గుంపు వచ్చి పంటలను తినివేశాయి. మామిడి చెట్ల కొమ్మలు, చెరకు పంటతో పాటు వ్యవసాయ బోరు పైపులను బయటకు లాగి పాడు చేశాయి. ప్రజలు, రోడ్డుపై ప్రయాణికులు బారులు తీరి చూస్తుండగానే ఏనుగులు విధ్వంసానికి పాల్పడ్డాయి. ఏనుగుల గుంపు రోడ్డు సమీపంలోకి రావడంతో గ్రామస్తులు పరుగుపెట్టారు. రాత్రిపూట రోడ్డుపై ప్రయాణాలు కష్టంగా మారుతున్నాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ సిబ్బంది సమీపంలో లేకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారు.

అందరి చూపు వైఎస్సార్‌సీపీ వైపే...



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

సాలూరు: పట్టణంలోని 4వ వార్డు కౌన్సిలర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేరాయి. వారికి వైఎస్సార్‌సీపీ సాలూరు అసెంబ్లీ అభ్యర్థి పీడిక రాజన్నదొర, పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానం పలికారు. చేరికల కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్పీ చింతగడదాస్, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు పలకండి

- ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు



విశాఖలోని వలస ఓటర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు

నెల్లిమర్ల రూరల్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగించిన సీఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు కోరారు. బూరాడపేట, పారసాం గ్రామాలకు చెందిన వలస ఓటర్లతో విశాఖలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఇచ్చిన నవరత్నాల హామీలను శత శాతం నెరవేర్చి ప్రజలను ధైర్యంగా ఓట్లు అడుగుతున్నామన్నారు. సీఎం జగనన్న హామీ ఇచ్చారంటే తప్పక నెరవేరుస్తారనే నమ్మకం ప్రజల్లో ఉందని తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, నాయకులు మత్స సత్యనారాయణ, సంగంరెడ్డి జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

చెరకు రైతుల నోట్లో...

చంద్రన్న విషం

- ఉమ్మడి విజయనగరంలో రెండు చక్కెర కర్మాగారాలు నాశనం
- కమీషన్ల కోసం రైతుల నోట మట్టికొట్టిన నాటి టీడీపీ పాలకులు
- చెరకు రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- బకాయిలు చెల్లించడంతో రైతన్నలకు ఊపిరి
- వాస్తవాలను దాచిపెట్టి టీడీపీ నాయకుల దుష్ప్రచారం
- సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల కోసం కొత్త నాటకం

సాక్షి ప్రతినిధి, విజయనగరం: వ్యవసాయాధార ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో ఒకప్పుడు చెరకు సాగు రైతులకు లాభదాయకమైన పంట. ఇందుకు భీమసింగి సహకార చక్కెర కర్మాగారం, లచ్చయ్యపేట వద్దనున్న ప్రభుత్వ చక్కెర కర్మాగారం వల్ల ఎంతో మేలు పొందేవారు. కానీ వాటిని చూసి చంద్రబాబుకు కన్నుకుట్టింది. కమీషన్ల కోసం రైతుల కడుపుకొట్టడానికి వెనుకాడలేదు. ఆ రెండు చక్కెర కర్మాగారాల జీవం తీసేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు 14 ఏళ్ల పాలన వాటికి శాపంగా మారింది. భీమసింగి చక్కెర కర్మాగారాన్ని మొట్టమొదట మూతవేసింది 2003లోనే. అదే సమయంలోనే సీతానగరం మండలం లచ్చయ్యపేటలోనున్న ప్రభుత్వ చక్కెర కర్మాగారాన్ని అత్యంత చౌకగా ప్రైవేట్‌పరం చేసేశారు. 2004లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత భీమసింగి సుగర్ ఫ్యాక్టరీకి జీవం పోశారు. లాభాల బాట పట్టించారు. మళ్లీ 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత యథావిధిగా నష్టాల్లో ముంచారు. ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం రైతుల వంతుగా సేకరించిన రూ.5 కోట్ల సొమ్మును అప్పటి టీడీపీ నాయకులు దుర్వినియోగం చేశారు. చంద్రన్న విషగుళికల్లాంటి అసంబద్ధ నిర్ణయాల ఫలితంగా చెరకు రైతులు దారుణంగా నష్టపోయారు.

భీమసింగిలో ఇలా...



మూతపడిన భీమసింగి చక్కెర కర్మాగారం

చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రిగా పాలన (1995–2003)లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనున్న 18 ప్రభుత్వ, సహకార చక్కెర కర్మాగారాల్లో 8 ప్రైవేట్ పరం చేసేశారు. ఆ సమయంలోనే భీమసింగి సుగర్ ఫ్యాక్టరీపై కత్తికట్టారు. 2003–04 సీజన్‌లో క్రషింగ్ చేయకూడదని ఆదేశాలివ్వడంతో తొలిసారిగా మూతపడింది. పాదయాత్రలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఫ్యాక్టరీని తెరిపించారు. ప్రభుత్వ గ్యారెంటీతో రూ.3.50 కోట్ల రుణం అందించారు. ఫ్యాక్టరీకి గుదిబండగా మారిన అప్పులు రూ.18.04 కోట్లను ప్రభుత్వ షేరు ధనంగా మార్చారు. ఆధునికీకరణకు రూ.36.18 కోట్లు మంజూరు చేశారు. తద్వారా క్రషింగ్ సామర్థ్యాన్ని 1205 మెట్రిక్ టన్నుల నుంచి 2 వేల మెట్రిక్ టన్నులకు పెంచడం, పవర్ ప్లాంట్ ఉత్పత్తి కూడా 1.5 కిలోవాట్ల నుంచి 12 కిలోవాట్లకు పెంచడం లక్ష్యాలుగా నిర్దేశించారు. మిగులు విద్యుత్తును ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా ఫ్యాక్టరీ కొంత లాభపడటం అనేదీ ఇందులో భాగం. మరోవైపు ఫ్యాక్టరీ ఆధునికీకరణకు తమ వంతు సహకారంగా రైతులు నుంచి రూ.3 కోట్ల వరకూ పెట్టుబడి నిధి కూడా సేకరించారు. దాన్ని బ్యాంకులో డిపాజిట్ చేస్తే అది వడ్డీతో రూ.5 కోట్లు అయ్యింది. ఆ నిధికి టీడీపీ నాయకులు గండికొట్టేశారు. 2014 సంవత్సరంలో చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావడం శాపంగా మారింది. రైతులు అడగకపోయినా ఆ డిపాజిట్లను పంచేశారు. అలా ఆధునికీకరణ ప్రతిపాదనను ఉద్దేశపూర్వకంగానే అటకెక్కించేశారు. చంద్రబాబు ప్రభుత్వ విధానాల ఫలితంగా ఫ్యాక్టరీ సుమారు రూ.47.88 కోట్లు నష్టాల్లోకి వెళ్లింది. ఆప్కాబ్ నుంచి తెచ్చిన రూ.25 కోట్ల రుణంపై ఏటా రూ.3.2 కోట్ల వరకూ వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి. మరోవైపు యంత్రాలన్నీ పనిచేయకుండాపోయాయి.

జగనన్న ప్రభుత్వంలోనే భరోసా....

లచ్చయ్యపేట కర్మాగారం యాజమాన్యం బకాయిపడిన బిల్లులు చెల్లించాలని రైతులు, వేతనాల కోసం కార్మికులు రోడ్డున పడ్డారు. వారికి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రజాసంకల్పయాత్రలో హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎనిమిది నెలల వ్యవధిలోనే కర్మాగారం భూములను బహిరంగవేలం ద్వారా విక్రయించి రైతులకు, కార్మికులకు, ఉద్యోగులకు బకాయిలు చెల్లించారు. అలాగే లచ్చయ్యపేట, భీమసింగి ఫ్యాక్టరీలపై ఆధారపడిన చెరకు రైతులకు నష్టం లేకుండా మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన్న అప్పలనాయుడు, పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ప్రభుత్వంతో చర్చించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ఫలితంగా రైతులు గత నాలుగేళ్లుగా రేగిడి మండలం సంకిలి వద్దనున్న ఈఐడీ ప్యారీ సుగర్ ఫ్యాక్టరీకి చెరకును విక్రయిస్తున్నారు.



జగనన్న ప్రభుత్వంలోనే బకాయిలు జమ



నేను కొన్నేళ్లుగా చెరకు సాగు చేస్తున్నాను. చంద్రబాబు ప్రైవేట్‌పరం చేసిన తర్వాత లచ్చయ్యపేట ఫ్యాక్టరీని తీసుకున్న ఎన్‌సీఎస్ యాజమాన్యం బిల్లులు సక్రమంగా ఇవ్వలేదు. దీంతో అప్పుల పాలయ్యాను. పాదయాత్రగా వచ్చిన జగనన్నను కలిసి సమస్యలు వివరించాం. ఆయన ప్రభుత్వం రాగానే భూములను విక్రయించి బకాయిలు మా ఖాతాకు జమ చేసింది.

– బలగ శ్రీరాములునాయుడు, చెరకు రైతు, అంకలాం, సీతానగరం మండలం

చంద్రబాబు వల్లే చెరకు రైతుల బలి



చంద్రబాబు పాలనలో తీసుకున్న అస్తవ్యస్త నిర్ణయాల వల్ల చెరకు రైతులు బలి అయ్యారు. లచ్చయ్యపేట కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేసిన తర్వాత కష్టాలు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు చెరుకు పంట చేదు అయింది. రానురాను ప్రత్యామ్నాయ పంటల వైపు మరలిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చంద్రబాబు ఏ నాడూ రైతుల పక్షాన ఉండడం. వ్యవసాయం అంటే ఆయనకు చిన్నచూపు.

– జి.సత్యంనాయుడు, రైతు, వెంగళరాయపురం, బలిజిపేట మండలం

లచ్చయ్యపేటలో అలా...

తొలుత పార్వతీపురం డివిజన్‌లో రైతుల కోసం సీతానగరం, బొబ్బిలి ప్రాంతాల్లో 1936 సంవత్సరంలో శ్రీరామా చక్కెర కర్మాగారాలు ప్రారంభమయ్యాయి. వాటిలో బొబ్బిలి కర్మాగారం 1973లో, సీతానగరం కర్మాగారం 1974లో మూతపడ్డాయి. ఈ రెండింటినీ అనుసంధానం చేస్తూ 1992లో లచ్చయ్యపేట వద్ద కర్మాగారాన్ని నిర్మించడానికి అప్పటి ముఖ్యమంత్రి నేదురుమిల్లి జనార్దనరెడ్డి శంకుస్థాపన చేశారు. ఇది నిర్మాణం పూర్తయిన సందర్భంలోనే చంద్రబాబు తొలిసారిగా 1995 సెప్టెంబర్‌లో సొంత మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటుతో ముఖ్యమంత్రి అయ్యారు. ఈ కర్మాగారాన్ని ప్రారంభించిందీ ఆయనే. లాభాల్లో సాగుతున్న సమయంలో నష్టాల ముసుగువేసి 2002 సంవత్సరంలో అత్యంత చౌకగా అమ్మకం పెట్టేసిందీ చంద్రబాబే. ఎన్‌సీఎస్ యాజమాన్యంలో కర్మాగారం పరిస్థితి మరింత దిగజారింది. ఏడాదికేడాది చెరకు రైతులకు బిల్లులు చెల్లించక ఆర్థిక ఇబ్బందుల్లో పడింది.



మూతపడిన లచ్చయ్యపేట చక్కెర కర్మాగారం

చెరకు రైతులకు రూ. 24 కోట్లు, కార్మికుల జీతాలు, బ్యాంక్ రుణాలు కలిపి మరో రూ.19 కోట్లు బకాయిలు పెట్టేశారు. దీంతో ఆందోళనకు దిగిన రైతులను, కార్మికులను బుజ్జగించడానికి చంద్రబాబు 2014లో మూడోసారి ముఖ్యమంత్రి అయినప్పుడు యాజమాన్యం పరిధిలోఉన్న కర్మాగారం భూములను ఐడీఆర్ చట్టం కింద స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. అయితే వాటిని వేలం వేయకుండా 2019 సంవత్సరంలో పదవి దిగిపోయేవరకూ నాన్చుతూ వచ్చారు.

విజయీభవ!

విజయనగరం జిల్లాలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. అభ్యర్థులు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తున్నారు. చేసిన మంచిని గుర్తించి ఓటుతో ఆశీర్వదించాలని అభ్యర్థిస్తున్నారు.

ప్రచార పర్వం



రాజాం పట్టణం పొనుగుటివలసలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు.



విజయనగరం ఉడా కాలనీలో డిప్యూటీ స్పీకర్, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు అక్కడి మహిళలు హారతిచ్చి విజయ తిలకం దిద్దారు.



గంట్యాడ మండలం వసాది గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యపై అభిమానులు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. మేలు చేసిన వారికి అండగా ఉంటామని గ్రామస్తులు భరోసా ఇచ్చారు.



బొబ్బిలి పట్టణంలో ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓ వృద్ధుడు ఫ్యాన్ గుర్తుకే ఓటేస్తామని, సంక్షేమ పాలన కొనసాగించాలని ఎమ్మెల్యేతో చేయికలిపి మరీ చెప్పారు.



డెంకాడ మండలం చింతలవలసలో నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పాలనకు మద్దతుగా నిలవాలని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.



జామి మండలం రామయ్యపాలెంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును గ్రామస్తులు అక్కున చేర్చుకున్నారు. సంక్షేమ పాలనే కావాలి.. మీరు చల్లగా ఉండాలంటూ ఓ వృద్ధురాలు ఎమ్మెల్యే చేతిని ముద్దాడి ఆశీర్వదించింది.

తొలి ఓటు పడింది

- ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్
- తొలిరోజు మొత్తం ఓట్లలో 26 శాతం పోలింగ్



జేఎన్‌టీయూ జీవీలో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్

తొలిరోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ (నియోజకవర్గాల వారీగా) ఇలా..

నియోజకవర్గం	పోస్టల్ బ్యాలెట్‌లు	తొలి రోజు పోలింగ్
బొబ్బిలి	2,105	749
చీపురుపల్లి	1,405	385
గజపతినగరం	1,655	603
నెల్లిమర్ల	1,525	587
విజయనగరం	3,975	1,356
ఎస్.కోట	1,776	563
రాజాం	1,741	746
మొత్తం	18,631	4,989

ఇతర జిల్లాల్లో పనిచేస్తూ ఇక్కడ ఓటు ఉన్న ఎన్నికల సిబ్బంది వేసిన పోస్టల్ బ్యాలెట్‌లు : 670



పోస్టల్ బ్యాలెట్ కోసం క్యూలో నిల్చున్న ఉద్యోగులు

విజయనగరం అర్బన్: సాధారణ ఎన్నికల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా ఆదివారం ప్రారంభమైంది. జేఎన్‌టీయూ జీవీ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన రెండు ఫెసిలిటేషన్ కేంద్రాలను కలెక్టర్ నాగలక్ష్మి సందర్శించారు. ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. క్యూలైన్లు, పోలింగ్ బూత్‌లు, హెల్ప్‌డెస్క్‌లను సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్లపై ఉద్యోగులను ఆరా తీశారు. మౌలిక సదుపాయాల కల్పనపై పలు సూచనలు చేశారు. క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండకుండా, ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరికీ ఓటు వేసే అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతీ ఉద్యోగి దరఖాస్తు చేస్తే, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పిస్తామని స్పష్టం చేశారు. జాబితాలో పేర్లు లేనివారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మొత్తం పోస్టల్‌బ్యాలెట్ ఓట్లు 18,631 ఉండగా తొలిరోజు 4,989 మంది (26 శాతం) ఓటు హక్కును వినియోగించుకున్నారు. గజపతినగరం, నెల్లిమర్ల, చీపురుపల్లి, బొబ్బిలి, రాజాం, ఎస్.కోట నియోజకవర్గ కేంద్రాల్లోనూ తొలిరోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఉద్యోగులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.

పోస్టల్ బ్యాలెట్‌కు 7, 8 తేదీల్లో మరో అవకాశం

- ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్
- సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్ట నిఘా వ్యవస్థ
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా



పోస్టల్ బ్యాలెట్ ఎన్నిక ప్రక్రియను పరిశీలిస్తున్న రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా

విజయనగరం అర్బన్: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు ఈ నెల 7, 8 తేదీల్లో మరో అవకాశం కల్పిస్తామని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. జిల్లా కేంద్రంలోని జేఎన్‌టీయూ విజయనగరం గురజాడ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఆదివారం సందర్శించారు. ఓటింగ్‌కు చేసిన ఏర్పాట్లు, ఓటింగ్ ప్రక్రియ, హెల్ప్ డెస్కులు, క్యూలైన్లు, పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఓటర్లతో మాట్లాడి వారి సమస్యలను, ఏర్పాట్లపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. జిల్లాలో పోస్టల్ ఓటింగ్, స్ట్రాంగ్‌రూమ్ ఏర్పాట్లను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి వివరించారు. ఈ సందర్భంగా మీనా మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతీ ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పోస్టల్ ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు, ఓటు కోసం దరఖాస్తు చేసుకోని వారు సైతం తమ ఎన్నికల డ్యూటీ ఆర్డర్, గుర్తింపు కార్డును సంబంధిత ఫెసిలిటేషన్ సెంటర్‌కు తీసుకెళ్లి ఓటు పొందవచ్చన్నారు. ఇలాంటి వారి కోసం ఈ నెల 7, 8 తేదీల్లో ఓటు వేయడానికి అవకాశం ఇస్తామని తెలిపారు. వివిధ విభాగాల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని, సీ–విజిల్ యాప్‌లో ఎక్కువ ఫిర్యాదుల అందుతున్నాయని వివరించారు. ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోని మద్యం అక్రమంగా రాకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 12,400 సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక పోలీస్ బందోబస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. ఆయన వెంట జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డీఆర్వో ఎస్.డి.అనిత, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె.సందీప్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ ఎ.కల్యాణ్‌చక్రవర్తి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సుధారాణి, జెడ్పీ డిప్యూటీ సీఈఓ ఎ.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మల్లన్నా దీవించు



ఎండల మల్లన్నకు పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి


భామిని: మండలంలోని ఎం.కె.పురంలో వెలసిన శ్రీ ఎండల మల్లికార్జున స్వామి సన్నిధిలో పాలకొండ శాసనసభ్యురాలు, వైఎస్సాఆర్‌సీపీ అభ్యర్థి విశ్వాసరాయి కళావతి ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని, మళ్లీ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరుతూ మొక్కు తీర్చారు. కార్యక్రమంలో వైఎస్సాఆర్‌సీపీ మండల నాయకులు ఉన్నారు.

గిరిజన మ్యూజియానికి
కొత్త హంగులు

- ప్రాచీన మానవుల నుంచి నేటివరకు.. బొమ్మల రూపంలో చిత్రీకరణ
- గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా రూపకల్పన



అందంగా తీర్చిదిద్దుతున్న ఆదిమానవుడి బొమ్మ



డైనోసర్ల చిత్రాలు

సీతంపేట: టీడీపీ ప్రభుత్వం హయంలో ఆగిపోయిన గిరిజనమ్యూజియం పనులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పునఃప్రారంభించింది. ఈ మేరకు సీతంపేటలోని పాత పీఎంఆర్‌సీలో మ్యూజియం పనులు జరుగుతున్నాయి. రూ.కోటి అంచనా వ్యయంతో గిరిజన మ్యూజియం నిర్మించడానికి నిధులు కేటాయించారు. 2017లో ఈ మ్యూజియానికి శంకుస్థాపన జరిగినా సక్రమంగా నిధులు కేటాయించకపోవడం, టీడీపీ ప్రభుత్వం పట్టించుకోని కారణంగా పనులు నిలిచిపోయాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రెండేళ్ల క్రితం ఈ పనులు పునఃప్రారంభమయ్యాయి. ఆదిమానవుడి దగ్గర నుంచి ఇప్పటివరకు జరిగిన మార్పులను చిత్రాల రూపంలో తయారు చేస్తున్నారు. ముఖ్యంగా మన రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల తోపాటు సీతంపేట ఏజెన్సీలో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, బీహార్‌లలో ఉన్న ఆదివాసీలు, ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉండే ఆదివాసీల జీవన విధానం కంటికి కనిపించేలా బొమ్మల రూపంలో చూపించాలని నిర్ణయించారు. గిరిజనులు ఇంట్లో వాడే వస్తువులు, కట్టుబాట్లు, వేటాడే వస్తువులు, పూర్వం నుంచి ఇప్పటివరకు దశల వారీగా మారిన మార్పులను చిత్ర రూపంలో ప్రదర్శించేందుకు బొమ్మలను సేకరించారు. ప్రస్తుతానికి రెండు బ్లాకుల్లో పనులు జరిగాయి. మ్యూజియం బయట కొత్తగా కొన్ని దుకాణ సముదాయాలను ఏర్పాటు చేశారు. గిరిజన మ్యూజియం పూర్తయితే పర్యాటకంగా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందినట్లవుతుంది.

చంద్రబాబు మాటలు నమ్మొద్దు

- వైఎస్సార్‌సీపీ కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి



శివ్వాం గ్రామంలో ఎన్నికల ప్రచారం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

గరుగుబిల్లి: టీడీపీ అధినేత చంద్రబాబు మాయమాటలు నమ్మవద్దని వైఎస్సార్ సీపీ కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కొత్తూరు, శివ్వాం, గొట్టివలస, గొల్లవానివలస, తులసిరామినాయుడు వలస, ఉల్లిభద్ర గ్రామాల్లో ఆదివారం పర్యటించిన ఆమెకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగించారని, ఆయన పాలనలో అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. పేదల అభ్యున్నతే ప్రధానంగా అమలు చేసిన పథకాలతో ఎంతోమంది జీవితాల్లో సంక్షేమ వెలుగులు నెలకొన్నాయన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోసపూరిత హామీలతో ప్రజలను మాయ చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తుంటారని, ఆయనను నమ్మితే రాష్ట్ర ప్రజల భవిష్యత్ అంధకారమవుతుందన్నారు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹145	₹260	₹270

గెలుపు పార్టీలో.. చేరికల జోరు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీలో చేరికలు జోరందుకున్నాయి. విజయనగరంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్న పలువురు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. డిప్యూటీ స్పీకర్, వైఎస్సార్‌సీపీ విజయనగరం నియోజకవర్గ అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి సమక్షంలో గౌరీ సేవా సంఘ మాజీ అధ్యక్షుడు ఆదారి నాగు, గౌరీ సేవా సంఘం జిల్లా సెక్రటరీ మొల్లేటి నాయుడు, ఆదారి బాసులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కోలగట్ల వీరభద్రస్వామి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు..



పార్టీలో చేరిన లక్కవరపుకోట మండలం కొట్యాడ గ్రామానికి చెందిన యూత్ సభ్యులతో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: కొత్తవలస, లక్కవరపుకోట మండలాలకు చెందిన పలువురు ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. లక్కవరపుకోట మండలం కొట్యాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన 30 మంది యూత్‌సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆయన సమక్షంలో పార్టీలోకి చేరారు. వీరందరికి కడుబండి శ్రీనివాసరావు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అలాగే కొత్తవలస మండలం పాతసుంకరపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన 25 కుటుంబాలువారు పార్టీలో చేరారు. కార్యక్రమంలో కొత్తవలస మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ యర్రా శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, పెదిరెడ్ల సూరిబాబు, వెంకన్నపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిపథంలో రాష్ట్రం..



పూసపాటిరేగలో వైఎస్సార్‌సీపీలో చేరిన కుటుంబాలతో ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

పూసపాటిరేగ: వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే రాష్ట్రం ప్రగతిపథంలో దూసుకుపోతుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. పూసపాటిరేగ గ్రామానికి చెందిన 50 కుటుంబాలు.. కనిమెల్లకు చెందిన 30 కుటుంబాలు టీడీపీ, జనసేనను వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరందరికీ బడ్డుకొండ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన మాటకు కట్టుబడిన నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని, ఆయన్ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్దనరావు, కోరాడ సత్యనారాయణ, మహంతి లక్ష్మణరావు, ఎస్. సత్యనారాయణరాజు, అల్లాడ రమేష్, నడిపేన రమణ, కోరాడ కాశి, కోరాడ అరుణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలు కుటుంబాల చేరిక



గోభ్యాంలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనరసయ్య

దత్తిరాజేరు: మండలంలోని గోభ్యాంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సమక్షంలో 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారందిరకీ అప్పలనరసయ్య పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బొత్స అప్పలనరసయ్యను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గెదేల సింహద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, బీసీ సెల్ జిల్లా నాయకులు మంత్రి అప్పలనాయుడు, సర్పంచ్ వంగపండు లక్ష్మునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొత్స ఆధ్వర్యంలో ..



పార్టీలో చేరిన కొరారుబిల్లి వాసులతో ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: మండలంలోని కొరారుబిల్లి గ్రామానికి చెందిన 15 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనరసయ్య కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, సర్పంచ్ వేమలి రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పొనుగుటివలసలో ..



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్

రాజాం: రాజాం మున్సిపాలిటీ పరిధి పొనుగుటివలస గ్రామానికి చెందిన 50 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. గ్రామానికి చెందిన యందవ ఆనంద్ ఆధ్వర్యంలో వీరంతా వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ గెలుపే తమ లక్ష్యమని పార్టీలో చేరిన వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ సచివాలయ కన్వీనర్ శాసపు వేణుగోపాలనాయుడు, మాజీ సర్పంచ్ శాసపు కేశవనాయుడు, రెడ్డి రమేష్, కెంబూరి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, తదితరులు

ఈ జోరు కొనసాగనీ...

బొబ్బిలి: నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీలోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని ముత్తాయవలస నుంచి 35 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ పిల్లా వసుంధర, ఉప సర్పంచ్ బొద్దల లక్ష్మీ వెంకటనాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరామని చెప్పారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ తమ్మిరెడ్డి దామోదరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గమ్మ సంబరాలు

పాలకొండ రూరల్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం కోటదుర్గమ్మకు భక్తులు ఆదివారం సంబర నిరాజనాలు పలికారు. చల్లని తల్లికి ముర్రాటలతో మొక్కులు చెల్లించేందుకు కాలినడకన దేవస్థానంకు చేరకున్నారు. పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు, నూతన దంపతులు ఘటాలు, ముర్రాటలతో ఆలయానికి చేరుకున్నారు. అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాదశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు చేశారు.

మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే..



ఆనందపురంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

- మంత్రి బొత్స సత్యనారాయణ

గుర్ల: రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని నడుపూరు, ఆనందపురం, కోటగండ్రేడు, గూడేంలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను అడ్డుకోవడానికి టీడీపీ కుట్రలు పన్నుతోందన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా మరో నెల రోజుల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి, ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని చెప్పారు. టీడీపీ నాయకుల తీరు వల్ల 34 మంది వృద్ధులు పింఛన్ తీసుకోవడానికి వెళ్లి మరణించారని తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ ఠంచన్‌గా అందాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే రావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో అర్హులైన వారిందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నాడు - నేడు ద్వారా పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేశామని.. దళారీ వ్యవస్థ లేకుండా పథకాలు అందించామని చెప్పారు. రాజన్న రాజ్యం మళ్లీ రావాలంటే ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యుడు శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, జేసీఎస్ కన్వీనర్లు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, నేతలు వరదా ఈశ్వరరావు, కరోత్ర తాతమ్మ, మీసాల చిన్నప్పలనాయుడు, ముద్దాడ శ్రీనివాసరావు, ఎజ్జిపరపు లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ప్రజలు

పేదల వైద్యానికి.. ప్రభుత్వం భరోసా..



కొట్టాం పీహెచ్‌సీ

- పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్యసేవలు
- అన్ని వసతులు కల్పించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- అన్ని పీహెచ్‌సీలను 24 గంటల పీహెచ్‌సీలుగా మార్పు
- ఐదేళ్లలో 83 లక్షల మందికి సేవలు
- 24.46 లక్షల వైద్య పరీక్షలు

విజయనగరం ఫోర్ట్: జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పీహెచ్‌సీల్లో వైద్య సేవలు మెరుగుపడ్డాయి. గతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలకు) ప్రస్తుత పీహెచ్‌సీలకు చాలా తేడా ఉంది. 2019కు ముందు పీహెచ్‌సీలు అధ్వానస్థితిలో ఉండేవి. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నాడు - నేడు ద్వారా పీహెచ్‌సీల రూపురేఖలు మార్చేశారు. మౌలిక వసతులు కూడా కల్పించారు. అదనపు సిబ్బందిని నియమించడంతో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయి.

ప్రతి పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యులు..

గత ప్రభుత్వ హయాంలో పీహెచ్‌సీలో ఒక వైద్యుడు మాత్రమే ఉండేవారు. దీంతో ఆ వైద్యుడు ఏదైనా పనిమీద సెలవు పెడితే రోగులకు వైద్యసేవలు అందేవి కావు. అటువంటి పరిస్థితి ఉండకూడదని భావించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతి పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యులను నియమించారు. దీంతో ఒక వైద్యుడు సెలవులో ఉన్నా మరో వైద్యుడు రోగులకు అందుబాటులో ఉంటాడు. అదే విధంగా ఒక స్టాఫ్‌నర్స్ గతంలో ఉంటే ఇప్పుడు ముగ్గురిని నియమించారు. అదేవిధంగా ఎంఎన్‌ఓ, ఎఫ్ఎన్‌ఓలను నియమించారు. గతంలో రెండు, మూడు పీహెచ్‌సీలకు ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఉండేవాడు. ప్రస్తుతం ప్రతి పీహెచ్‌సీకి ల్యాబ్ టెక్నీషియన్ ఉన్నారు. గతంలో 5,10 పీహెచ్‌సీలు మాత్రమే 24 గంటలు పని చేసేవి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అన్ని పీహెచ్‌సీలను 24 గంటల పీహెచ్‌సీలుగా మర్చారు. గతంలో కొన్ని పీహెచ్‌సీల్లో మాత్రమే ప్రసవాలు జరిగేవి. ఇప్పుడు అన్ని పీహెచ్‌సీల్లోనూ ప్రసవాలు నిర్వహిస్తున్నారు. ప్రసవాల నిర్వహణకు అవసరమైన కాన్పు గదులను ఆధునీకరించారు. నాడు - నేడు ద్వారా ఆస్పత్రులకు కొత్తగా పెయింటింగ్స్ వేసి అందంగా తీర్చిదిద్దారు. రాత్రి వేళ కూడా పీహెచ్‌సీలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. గతంలో 10 నుంచి 14 రకాల వైద్య పరీక్షలు మాత్రమే చేయగా.. ప్రస్తుతం 63 రకాల పరీక్షలు చేస్తున్నారు.



రాకోడు పీహెచ్‌సీ కాన్పుగదిలో డెలివరీ టేబుల్

ఐదేళ్లలో పీహెచ్‌సీల ద్వారా అందించిన సేవలు.. నిర్వహించిన పరీక్షలు

2019 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఉన్న పీహెచ్‌సీల్లో లక్షలాది మందికి వైద్య సేవలు అందించారు. ఐదేళ్లలో సుమారు 83 లక్షల మందికి వైద్యసేవలు అందించగా.. 24.62 లక్షల మందికి వివిధ పరీక్షలు నిర్వహించారు.

సంవత్సరం	వైద్య సేవలు	ల్యాబ్ టెస్టులు
2019-20	18, 30, 368	5,89,860
2020-21	14,04,382	2,76,384
2021-22	19,06,334	4,94,148
2022-23	15,91,841	5,74,532
2023-24	15,92,686	5,27,219

నాణ్యమైన వైద్యం అందించారు..



దగ్గు, గ్యాస్ట్రిక్ సమస్య ఉందని కొట్టాం పీహెచ్‌సీకి వెళ్లాను. అక్కడ వైద్యులు నా సమస్యను ఓపికగా విని మందులు, టానిక్ ఇచ్చారు. డాక్టర్ గారు నాతో అప్యాయంగా మాట్లాడారు.
– బి. ప్రసాద్, విసినిగిరి గ్రామం, జామి మండలం

చెప్పారంటే... చేస్తారంటే

వైఎ స్సార్ సీపీ మేనిఫెస్టోలోని జగనన్న అమ్మఒడి పథకంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏటా చెప్పిన సమయానికి కచ్చితంగా ఇచ్చిన రూ.15 వేల ఆర్థికసాయం తోప ఆటు జేవీకే కిట్లు అందజేయడంతో తమ పిల్లలను చదివించుకోగలిగామంటున్నారు. నవరత్నాలు ప్లస్ పేరిట సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొత్తగా ప్రకటించిన మేనిఫెస్టోలో సైతం ఈ పథకం కొనసాగిస్తూనే పథకం కింద ఇచ్చే సాయాన్ని రూ.17 వేలకు పెంచడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ బిడ్డల చదువుకు ఆర్థిక బెంగలేదని ధీమా వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబులా మోసం చేసే నైజం జగనన్నది కాదని.. ఏదైనా హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

– రాజాం.

అద్భుతమైన పథకం..



జగనన్న అమ్మఒడి పథకం అనేది చాలా మంచి పథకం. ఈ పథకం ద్వారా వచ్చే ఆర్థికసాయంతో మా పిల్లల చదువుకు అవసరమైనవి సమకూర్చుకోగలుగుతున్నాం. మళ్లీ ఇప్పుడు నవరత్నాలు ప్లస్‌లో కూడా అమ్మఒడి పథకం కొనసాగిస్తూ ఏటా రూ.17 వేలు ఇస్తామనడం ఆనందంగా ఉంది.

– సామంతుల సత్యవతి, కంచరాం, రాజాం మండలం.

అమ్మఒడి.. ఓ గొప్ప ఆలోచన..



సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న జగనన్న అమ్మఒడి పథకం ఆలోచన చాలా గొప్పది. బాగా చదువుకుంటేనే పిల్లల భవిష్యత్తు బాగుంటుంది. ప్రయోజకులవుతారు. చంద్రబాబు తన గత 14 ఏళ్ల పాలనలో ఏనాడూ ఇటువంటి పథకం తీసుకురాలేదు. అప్పుడు ఏమీ చేయలేనిది.. ఇప్పుడు ఏదో చేస్తారంటే ఎవరూ నమ్మరు. జగనన్న చెప్పింది తప్పకుండా చేస్తారు. ఈ నమ్మకం ప్రజలందరిలో ఉంది.

– వందాన జ్యోతి, శ్రీహరినాయుడుపేట, సంతకవిటి మండలం

చదువుకు పేదరికం అడ్డు కాకూడదనే..



చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే ముఖ్య ఉద్దేశ్యంతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి పథకాన్ని అమలు చేస్తున్నారు. ప్రతిఏటా ఈ పథకం ద్వారా ప్రతీ విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాలోకి నేరుగా నగదు వేసి, వారి పిల్లల చదువును ప్రోత్సహిస్తున్నారు. ఈ పథకం ద్వారా అక్షరాస్యతా శాతాన్ని శతశాతం చేసి, డ్రాపౌట్స్ లేకుండా చేశారు.

– కలిశెట్టి శారద, రాజాం

దేశానికే ఆదర్శం..



జగనన్న అమ్మఒడి పథకం దేశానికే ఆదర్శం. ఈ పథకాన్ని కోవిడ్ కష్టకాలంలోనూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు టీడీపీ ఇటువంటి గొప్ప పథకాలు తీసుకురాలేదు. ఎన్నికల వేళ ఇప్పుడు కొత్తగా అమలుచేయడానికి సాధ్యం కాని హామీలు ఇస్తే ఎవరు నమ్ముతారు. చెప్పింది చేసే వ్యక్తి జగనన్న ఆయననే ప్రజలు నమ్ముతారు.

– మీసాల రాధ, సంతకవిటి

అమలుచేసి చూపిస్తున్నారు..



2019 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని జగనన్న నెరవేర్చారు. అమ్మఒడి పథకం కూడా కచ్చితంగా అమలు చేసి చూపిస్తున్నారు. గతంలో ఈ పథకం ద్వారా ఇచ్చే సాయాన్ని రూ.2 వేలు పెంచి, రూ.17 వేలు ఇస్తామనడం చాలా సంతోషం. గతంలో వలే రానున్న ఐదేళ్లలోనూ ఈ పథకాన్ని పక్కాగా జగనన్న అమలుచేస్తారన్న నమ్మకం మాకుంది.

–గెడ్డా పార్వతి, కంచరాం, రాజాం మండలం

అన్నివర్గాల అభివృద్ధికి దోహదం..



అమ్మఒడి పథకం.. అన్నివర్గాల అభివృద్ధికి దోహదపడుతోంది. గతంలో ఏ ప్రభుత్వమూ ఇటువంటి మంచి పథకాన్ని తీసుకురాలేదు. తమలాంటి చాలా కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొంది, పిల్లలను చక్కగా చదివించుకోగలుగుతున్నారు. చదువుకు అవసరమైన సామగ్రి సమకూర్చుకోగలుగుతున్నారు. జగనన్న అంటేనే ఓ నమ్మకం. ఆయన మాటలే నమ్ముతాం.

– తాడ్డి నాగమణి, లక్ష్మీపురం, రాజాం మండలం

విజేతను నిర్ణయించేది ఆమె



- సార్వత్రిక ఎన్నికల్లో నిర్ణాయాత్మక శక్తిగా అతివలు
- మహిళా ఓటర్ల చేతిలోనే అభ్యర్థుల భవితవ్యం
- ఏడులో ఆరు అసెంబ్లీల్లో మహిళా ఓటర్లే అధికం
- పెరిగిన ఓటర్లలో విజయనగరం అత్యధికం

విజయనగరం అర్బన్:

సార్వత్రిక ఎన్నికల సంగ్రామానికి మరికొద్ది రోజులే సమయం ఉంది. ఇందులో భాగంగా ఎన్నికలకు సంబంధించి తుది, అనుబంధ ఓటర్ల జాబితాలు సిద్ధమయ్యాయి. తుది ఓటర్ల జాబితాకు మరో 21,920 మంది ఓటర్లు కలిశారు. ప్రస్తుత జాబితా ప్రకారం జిల్లాలో 15,62,921 మంది ఓటర్లు నమోదయ్యారు. ఇందులో పురుష ఓటర్లు 7,70,805 మంది, మహిళా ఓటర్లు 7,92,038 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 78 మంది ఉన్నారు. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే 21,233 మంది ఎక్కువగా ఉన్నారు. ఈ ఏడాది జనవరి 22న జిల్లా ఎన్నికల యంత్రాంగం విడుదల చేసిన తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 15,41,001 మంది ఓటర్లు ఉన్నారు. జనవరి 22 నుంచి ఈ నెల 14వ తేద వరకు ఓటర్ల నమోదుకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి అర్హులైన 21,920 మందికి ఓటు హక్కు కల్పిస్తూ అనుబంధ ఓటరు జాబితాను తయారు చేశారు.

ఆరు అసెంబ్లీ స్థానాల్లో మహిళా ఓటర్లే ఎక్కువ

జిల్లాలోని ఏడు అసెంబ్లీల్లో ఆరింటిలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే అత్యధికంగా ఉన్నారు. అత్యధికంగా విజయనగరం నియోజకవర్గంలో 8,512 మంది మహిళా ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా నమోదయ్యారు. తరువాత వరుసలో ఎస్.కోటలో 6,019 మంది, రాజాంలో 1,504 మంది మహిళా ఓటర్లు పురుష ఓటర్ల కంటే ఎక్కువగా ఉన్నారు. మిగిలిన బొబ్బిలి, చీపురుపల్లి, గజపతినగరం, నెల్లిమర్ల నియోజకవర్గాల్లో కూడా మహిళా ఓటర్లే అధికం.


పెరిగిన ఓటర్లలో విజయనగరం అత్యధికం..

తుది జాబితా తరువాత విజయనగరం నియోజకవర్గంలో జిల్లాలోనే అత్యధికంగా 7,627 మంది ఓటర్లు పెరిగారు. ఆ తర్వాత నెల్లిమర్లలో 2,998 మంది, బొబ్బిలిలో 2,403, రాజాంలో 2,276, చీపురుపల్లిలో 2,205, ఎస్.కోటలో 2,166, గజపతినగరంలో 2,057 మంది ఓటర్లు పెరిగినట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు.

జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా...

నియోజకవర్గం	ఓటర్లు మొత్తం	పురుషులు	మహిళలు	ఇతరులు
రాజాం(ఎస్సీ)	2,27,503	1,14,494	1,12,990	19
బొబ్బిలి	2,31,232	1,14,216	1,17,006	10
చీపురుపల్లి	2,05,484	1,02,627	1,02,847	10
గజపతినగరం	2,05,471	1,00,799	1,04,667	5
నెల్లిమర్ల	2,13,551	1,05,613	1,07,935	3
విజయనగరం	2,57,205	1,24,829	1,32,347	29
ఎస్.కోట	2,22,475	1,08,227	1,14,246	2
మొత్తం	15,62,921	7,70,805	7,92,038	78

నూతనోత్సాహం



- నవయువ ఓటర్లలో ఓటు ఉత్సాహం
- కొత్తగా వచ్చిన ఓటును వేసేందుకు ఉత్సుకత
- వైఎస్సార్ సీపీకే తమ తొలిఓటు అని వెల్లడి

రాజాం: కొత్తగా ఓటుహక్కు పొందిన వారంతా ఈ సార్వత్రిక ఎన్నికల్లో తమ తొలి ఓటును వేసేందుకు సన్నద్ధమయ్యారు. అత్యధికులు ఈసారి జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తామని చెబుతున్నారు. నవయువ ఓటర్లతో సాక్షి విలేకరులు ఆదివారం ముచ్చటించగా, వారి అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. ఈ మేరకు మొట్టమొదటి సారిగా ఓటు వేస్తున్న వారిలో 80 శాతం మంది చాలా ఉత్సాహంతో ఉన్నారు. తమ ప్రథమ ఓటును జనానికి మంచి చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ ఫ్యాన్ గుర్తుకు వేస్తామని తెలిపారు. రాజాం నియోజకవర్గంలో 2,25,336 మంది ఓటర్లు ఉండగా, కొత్తగా మరో 2 వేల మందికి పైగా ఓటర్లు ఇటీవల ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకుని, ఓటు హక్కు పొందడం గమనార్హం. తమ ఉన్నత చదువులను ప్రోత్సహించి, ఉద్యోగాలు సాధించే అవకాశం కల్పించిన సీఎం జగన్ రుణం తీర్చుకుంటామంటున్నారు. కొత్త ఓటర్ల మనోభావాలు వారి మాటల్లోనే..

పక్కాగా ఫ్యాన్ గుర్తుకే..



నాకు ఇటీవలే ఓటు వచ్చింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో మా కుటుంబం బాగుపడింది. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలకు పథకాలు అందుతున్నాయి. రాష్ట్రానికే కాదు యావత్తు దేశానికే సీఎం జగన్ పాలన ఆదర్శం. నా సంపూర్ణ మద్దతు ఆయనకే.. నా తొలి ఓటు ఫ్యాన్ గుర్తుకే.

–తాడ్డి గణేష్, లక్ష్మీపురం, రాజాం మండలం.

జగనన్నకే నా ఓటు..



నాకు ఈ మధ్యకాలంలోనే ఓటు వచ్చింది. తొలిసారి వేసే ఓటును ఎప్పుడెప్పుడు వేద్దామా అని ఉంది. నా మొదటి ఓటు జగనన్నకే. ఎంతోమంది యువత ఉన్నత విద్యకు విద్యాదీవెన, వసతిదీవెన, విదేశీ విద్యాదీవెన లాంటి పథకాలు అమలుచేసిన ఆయన గెలుపే నా లక్ష్యం.

మేరుగు మురళి, బొద్దాం, రాజాం మండలం.

ఎవరెన్ని చెప్పినా..



మాకు ఎవరెన్ని చెప్పినా తగ్గేదేలేదు. మా తొలి ఓటు ఫ్యాన్ గుర్తుకే వేస్తాం. గతంలోని టీడీపీ ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలా అభివృద్ధి, సంక్షేమం చేయలేదు. ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణానికి విశాఖపట్టణంను సీఎం జగన్ గుర్తించడం చాలా సంతోషం. రాష్ట్రం, రాష్ట్రంలోని ప్రజల బంగారు భవిష్యత్ కోసం పరితపించే జగనన్నకే నా మొదటి ఓటు.

–నక్క రాము, బొద్దాం, రాజాం మండలం.

గెలిచే పార్టీకే నా ఓటు..



ఈ దఫా రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో గెలుస్తున్న పార్టీ వైఎస్సార్ సీపీకే నా ఓటు. ఈ ఐదేళ్ల పాలనలో సీఎం జగన్ తనదైన మార్క్ పాలనతో పేదల ఆర్థిక స్థితిగతులను సమూలంగా మార్చారు. ఎన్నో సంక్షేమ పథకాలు అందజేసి, వారి జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చేశారు. ఆయనకే నా మద్దతు. ఓడిపోయిన పార్టీకి నా తొలి ఓటు వేసి, వృథా చేసుకోలేను.

–ఖండాపు చాందిని, నందబలగ పంచాయతీ, రాజాం మండలం

జగనన్నను గెలిపిస్తాం..



సమాజంలో స్త్రీ, పురుష వివక్ష లేకుండా చేసిన సీఎం జగనన్నను ఈసారి ఎన్నికల్లోనూ గెలిపించుకుని, ముఖ్యమంత్రిని చేసుకుంటాం. ఆయనే మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి, పాలనలో భాగస్వాములను చేశారు. కార్పొరేషన్ చైర్మన్లుగా, డైరెక్టర్లుగా మహిళలే ఉన్నారు. ఆడపిల్లలను అక్కచెల్లెమ్మలుగా భావించి, మంచిగా చూసుకుంటున్న సీఎం జగనే మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి.

–పొట్నూరు మాధురి, లక్ష్మీపురం, రాజాం మండలం.

వైఎస్సార్ సీపీకే నా మద్దతు..



రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రధానంగా పాలన కొనసాగిస్తున్న వైఎస్సార్ సీపీకే నా మద్దతు. ఇదే పార్టీ మళ్లీ అధికారంలో ఉంటేనే రాష్ట్రానికి మంచిది. ప్రతిఒక్కరం బాగుండాలంటే జగనన్నే ముఖ్యమంత్రి కావాలి. ఈసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నా తొలి ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి, జగనన్నకు అండగా నిలుస్తా.

–ఖండాపు బాల, నందబలగ, రాజాం మండలం

అరసవల్లిలో భక్తుల రద్దీ



రావిచెట్టు వద్ద పూజలు చేస్తున్న భక్తులు



క్యూలో వస్తున్న భక్తులు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి సన్నిధిలో భక్తజనం ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. స్వామికి ప్రీతిపాత్రమైన ఆదివారం సందర్భంగా జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి ఆదిత్యునికి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేకంగా పూజలు చేయించుకున్నారు. మహిళలు ఇంద్రపుష్కరిణి వద్ద రావిచెట్టు వద్ద ప్రదక్షిణలు చేసి దీపారాధన చేశారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా ఆలయ సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో భక్తులకు దాహార్తి తీర్చేలా మంచినీళ్ల ప్యాకెట్లను క్యూలైన్ల వద్దనే పంపిణీ చేసేలా చర్యలు చేపట్టారు. ఆదివారం ఒక్కరోజు వివిధ దర్శనాల టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.2,00,800, విరాళాలు, ఆర్జిత సేవల ద్వారా రూ.65,858, ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.2.20 లక్షల వరకు ఆదాయం లభించినట్లుగా అధికారులు తెలియజేశారు.

లైవ్‌ద్వారా మోకాలి సర్జరీపై అవగాహన



లైవ్ ప్రోగ్రాంను ప్రారంభిస్తున్న డాక్టర్ వెంకటాచలం

శ్రీకాకుళం:

ప్రభుత్వ వైద్య కళాశాల, రిమ్స్ (సర్వజన) ఆస్పత్రిలో ఆదివారం మిడ్ టర్మ్ సెమ్–2024లో భాగంగా రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా లైవ్ టెలీ కాస్ట్ ద్వారా మోకాలి సర్జరీ అవగాహన కలిగించినట్లు రిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటాచలం తెలిపారు. ప్రముఖ ఆర్థోస్కోపిక్ సర్జన్ డాక్టర్ సునీల్ లైవ్ టెలీకాస్ట్ నిర్వహించారని అన్నారు. కార్యక్రమంలో రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ స్వామినాయుడు, ఆర్థోపెడిక్ వైద్య విభాగాధిపతి డాక్టర్ ధర్మారావు, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ నాగేంద్రనాయకుడు, డాక్టర్ పార్థసారథి పాల్గొన్నారు. ఈ లైవ్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 186 మంది వైద్యులు పాల్గొన్నారని తెలిపారు.

గజపతినగరంలో.. సంక్షేమ వికాసం

- వివిధ సంక్షేమ పథకాల కింద రూ.1835.67 కోట్ల ఆర్థిక ప్రయోజనం
- దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం
- రూ.17కోట్లతో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం
- ఊరూరా ప్రగతి 'బాటలు'
- రైతన్నకు వెన్నుదన్నుగా ఆర్‌బీకేలు
- సచివాలయాలతో చేరువైన పాలన
- ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



గజపతినగరంలో రూ.17కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆస్పత్రి



గంట్యాడ మండలంలో ఉన్న తాటిపూడి జలాశయం

గజపతనగరం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు ఇలా...

- ✔ నియోజకవర్గంలోని 9,384 మంది పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరయ్యాయి. ప్రభుత్వం రూ.58.75కోట్ల మేర బిల్లులు చెల్లించింది.
- ✔ 58 నెలల్లో 67,280 మందికి కొత్తగా రేషన్ కార్డులు మంజూరయ్యాయి.
- ✔ 116.44 కోట్ల ఖర్చుతో గజపతినగరం–రామభద్రాపురం రోడ్డును ప్రభుత్వం నిర్మించింది.
- ✔ రూ.22 కోట్ల ఖర్చుతో పెదమానాపురం ఫ్లైఓవర్ నిర్మించింది.
- ✔ నాడు నేడు కింద 118 పాఠశాలలను రూ.26.35 కోట్ల ఖర్చుతో ఆధునిక సొబగులు, మౌలిక సదుపాయాల కల్పన.
- ✔ రూ.31.35 కోట్లతో 87 గ్రామ సచివాలయాల నిర్మాణం
- ✔ రూ.18.31 కోట్లతో 84 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు
- ✔ రూ.12.25 కోట్లతో 69 వెల్ నెస్ సెంటర్ల నిర్మాణం
- ✔ రూ8.08 కోట్ల వ్యయంతో 50 బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్లు ఏర్పాటు
- ✔ 31 డిజిటల్ లైబ్రరీలకు రూ.4.96 కోట్ల కేటాయింపు
- ✔ రూ.115 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం
- ✔ జల్‌జీవన్ మిషన్ కింద రూ.119 కోట్ల ఖర్చుతో ఇంటింటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటు.

దత్తిరాజేరు: పాలించే నాయకులు ఆలోచన పరులు, ప్రజల మేలుకోరేవారు, మంచివారు అయితే సంక్షేమం, అభివృద్ధి ఏ స్థాయిలో జరుగుతుందనేందుకు గజపతినగరం నియోజకవర్గమే నిలువెత్తు నిదర్శనం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ 58 నెలల పాలనలో వివిధ సంక్షేమ పథకాల కింద నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రూ.1017.27కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం చేకూరగా, రూ.818 కోట్ల ఖర్చుతో వివిధ అభివృద్ధి పనులు సాగాయి. ఊరి ప్రజలకు ఉపయోగపడేలా సచివాలయాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటయ్యాయి. నాడు–నేడు నిధులతో సర్కారు బడులు, కళాశాలలు, ఆస్పత్రులు ఆధునిక సొబగులు అద్దుకున్నాయి. పాలన ప్రజలకు చేరువైంది. ప్రతీ పథకం ఆర్థిక లబ్ధి అర్హుల బ్యాంకు ఖాతాలకు జమవుతోంది. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలదే రాజ్యం. వారి కాళ్లపట్టుకుంటే తప్ప అర్హత ఉన్నా పథకం అందేది కాదు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక అర్హతే కొలమానంగా పథకాలు అందాయని, ఇచ్చిన ప్రతీహామీని అమలుచేశారన్నది నియోజకవర్గ ప్రజల మాట. అందుకే... వైఎస్సార్ కుటుంబం అంటే ఇక్కడి ప్రజలకు ప్రత్యేక అభిమానం. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన ఉత్తరాంధ్ర సుజలస్రవంతి ప్రాజెక్టు పూర్తయితే సాగునీటి కష్టాలు దూరమవుతాయని రైతులు అభిప్రాయపడుతున్నారు.



గజపతినగరం మండలం మరుపల్లి నుంచి దత్తిరాజేరు మండలం పెదకాద గ్రామానికి రూ.90 లక్షలతో వేసిన తారు రోడ్డు

నియోజకవర్గంలో రోడ్ల పనులు ఇలా..

పథకం	మంజూరైన పనులు	నిధులు (రూ.కోట్లలో)
ఏపీఆర్ఆర్‌పీ	22	32.45
పీఎంజీఎస్‌వై	03	11.33
పీఎంజీఎస్‌వై ఇంటెన్సివ్	06	2.94
ఏపీడీఆర్పీ	03	6.60
పీఎంజీఎస్‌వై నిర్వహణ	02	1.30
నాబార్డు ఆర్ఐడీఎఫ్	02	2.24
ఎస్‌డీపీ	04	6.80
ఎస్ఏఏపీ	01	2.00
ఎంపీఎస్ఆర్ఈజీఎస్‌జీటీ	12	18.50
ఐ ఇంపార్ట్ రోడ్లు	04	5.20
పీఎంజీఎస్‌వై ఫేజ్–3	01	7.00

వివిధ సంక్షేమ పథకాల కింద అందిన మొత్తం ఇలా..

పథకం	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి మొత్తం (రూ.కోట్లలో)
వైఎస్సార్ ఆసరా	1,30,156	154.76
జగనన్న అమ్మఒడి	46.76	171.51
జగనన్న చేదోడు	4,332	23.26
వ్యవసాయ బీమా	8,876	1341
ఈబీసీ నేస్తం	6,346	4.76
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	1,231	0 47
జగనన్న వసతి దీవెన	12,212	31.72
జగనన్న విద్య దీవెన	1,850	51.64
వైఎస్సార్ కాపు నేస్తం	80	3.68
సామాజిక పింఛన్లు	80,842	336.61
వైఎస్సార్ రైతు భరోసా	48.397	77.86
సున్న వడ్డీ పంట రుణాలు	6.815	1.89
సున్నా వడ్డీ	89,767	12.80
వైఎస్సార్ వాహన మిత్ర	2,462	5.28
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	7,426	4.09
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	16,344	34.89
వైఎస్సార్ బీమా	177	2.44
వైఎస్సార్ చేయూత	34.410	86.20



గజపతినగరం మండలం గంగచోళ్లపెంట నుంచి పట్రువాడకి రూ.4.30 కోట్లతో నిర్మించిన వంతెన



బొండపల్లి మండలం దేవుపల్లి నుంచి కొండవానిపాలెంకు రూ.3.15 కోట్ల ఖర్చుతో వేసిన రోడ్డు